# నైజం

**కథ**

''గోపాల్''

''గోపాల్''

ఎవరో నన్ను పిలుస్తున్నారు. ౯ పక్కన నా భార్య...ఎనిమిది నెలల నా కూతురు.

''గోపాల్.''

నా పేరే...ఈ తఫా..నిద్ర మత్తొ లించుకుని..ఆలకించాను..పక్కింటి రామ్మూర్తి గారి గొంతు.

'ఎవరికైనా..ఏదైనా..ఆపదా? ౕక..ఏదైనా ఫోన్ మెసేజా?'

హాల్లోకొచ్చి..కిటికీ తెరిచాను.

వర్షం ఇంకా తగ్గలేదు.

చలిగాలి లోపలికి రాకుండా అన్ని కిటికీ తల ఫులు మూసి పడుకున్నాము.

''ఏమిటి రామ్మూర్తి గారూ'' అన్నాను.

''మీ హాల్లో లైట్లె య్యండి వర్షపు నీళ్ళు మీ ఇంట్లోకొస్తున్నట్టున్నాయి''

ఒక్క నిముషం అర్థంగా లేదు.

''వర్షపు నీళ్ళు లోపలికొస్తున్నాయి సార్ ఇ తలి కొచ్చి చూడండి..''

''వరద నీళ్ళా!?!''

నా మాటకు నా భార్య నిద్రలేచింది గాబోలు

''బయట ఏమిటండీ శబ్దం'' అంది ఆవులి .

''ఆ బంధువులు వరదనీటి రూపంలో లోప స్తు న్నారు. ముందు పాపాయిని ఎత్తుకుని ఇవతలికి !'' అన్నాను విసుగ్గా.

మా ఇంటికి పై పోర్షను లేదు.

''సార్! మన కాలనీలో మన ఇద్దరి ఇళ్ళు క ెం మెరక మీదుండటం వల్ల ఇప్పటి వరకూ నీళ్ళు ల లికి రాలేదు. మిగతా వాళ్ళిళ్ళలో ఎపుడో నీళ్ళొచ్చి ట్టు న్నాయి. మీ ఇంట్లోకి నీళ్ళొస్తున్నా. ఏ చడీ, చప పూ విన్పించకపోయేసరికి. నిద్రలేపా మిమ్మల్ని. మీ భ ్యని పాపను తీసుకుని మా ఇంటికి రండి.'' ఆపద్బా వు డిలా పిలిచాడు పక్కింటి రామ్మూర్తి.

వాళ్ళిద్దర్నీ రామ్మూర్తిగారింటికి పంపి పదిహే మి షాల్లో యుద్ధప్రాతిపదికపై కిందున్న సామాన్లన్నీ పై ర్ధ సాగాను. బియ్యం బస్తా, గ్రైండర్ ఇంకా చిన్న న్న సామాన్లన్నీ సర్ది, బీరువా తెరిచి కింది అరల్లో వు నా భార్య పట్టు చీరలు తీసి పై అరల్లో సర్దాను.


ఇంట్లోకి వస్తున్న నీటిమట్టం పెరగసాగింది.

''అయ్యో! వరండాలో ఉన్న స్కూట ం చేయాలి.''

''స్కూటర్ సంగతలా వుంచండి సార్! తొంద గా సర్ది తలుపులు మూసి మా ఇంటికి రండి. తలు ు తెరిచుంటే పాము పుట్ర లోపలికొచ్చే ప్రమాదము .. త్వరగా రండి..'' రామ్మూర్తి తొందర చేశాడు.

తలుపులు మూసి నీళ్ళలో నడుస్తూ, కాంపౌండ్ వాలెక్కి పక్కింట్లోకి వచ్చిపడ్డాను.

రామ్మూర్తిగారి పైపోర్షనులో..



ఓ రూంలో కూచున్న నా భార్య నన్ను చూడ్డం తోనే''ఏవండీ! గాస్ సిలిండర్ పైన పెట్టారా! క్లోజ్ చెయ్యలేదు.'' ఆమె వైపు ఓ వెర్రి చూపు చూశాను.

''వచ్చే తొందరలో పాప బట్టలు, సిరిలాక్ డబ్బా, ఫీడింగ్ బాటిలూ ఏమీ తేలేదండి'' మళ్ళీ చెప్పింది.

మరో మార్గం లేక మళ్ళీ పైమెట్లు దిగి కాంపౌండ్ వాల్ మీదిగుండా దిగి మా ఇల్లు చేరుతుంటే.

''సార్! జాగ్రత్త నీళ్ళలో ఏదో పాములా కన్పిస్తోంది .చూడండి.లోపలికెళ్ళగానేతలుపు ముయ్యండి చూసి కాలుపెట్టండి.'' జాగ్రత్తలు చెప్పి టార్చి లైటు అందించాడు రామ్మూర్తి.

ఇంట్లోపలి నీటి మట్టం మోకాళ్ళ వరకూ పెరిగింది.

మళ్ళీ నా భార్య ఏమీ అడక్కుండా మా క్కావలసిన వన్నీ నేనే గుర్తుకు తెచ్చుకుని తీసుకుని, మళ్ళీ కాంపౌండ్ వాలెక్కి పక్కింట్లో కొచ్చి పడ్డాను.

గడియారం చూశాను.

సరిగ్గా అర్ధరాత్రి రెండు.

తడి బట్టలు విప్పి, పొడిబట్టలు మార్చుకున్నా చలి తగ్గలేదు.

''వేడి వేడి, కాఫీ తాగితే బావుణ్ణు'' సిగ్గులేకుండా ఉన్న పరిస్థితి మరిచిపోయి అడిగింది నా మనసు.

''హు. వరదబాధితుల్లా ఆశ్రయం పొందింది చాలక కాఫీ ఒకటా'' నాకు నేనే సర్ది చెప్పుకున్నాను.

''ఏమండీ! ఫ్రిడ్జ్ కిందే ఉంది. కంప్రెషర్‌లోకి నీళ్లు వెళ్తే..పాడవుతుందేమో..''

అంతే ఆ మాటకు అరికాలి మంట నెత్తికెక్కినట్ట యింది.

''వెధవది పోతే పోనీ ఇహ నా వల్ల కాదు'' అన్నాను చిరాగ్గా.

దోమల సాహచర్యంలో ఆ రాత్రి ఇంట్లో సామాన్లేవి పాడయ్యాయో అనుకుంటూ జాగారం చేసాం.

తెల్లవారింది.

వెలుగును చూసేసరికి లోపలి భయానికి ఎవరో అభయమిచ్చినట్టన్పించింది.

ఏదో ద్వీపంలో ఉన్నట్టు ఇళ్ళలో ఇళ్ళ బయటా ఎక్కడ చూసినా నీళ్ళమయం.

గత పదేళ్ళుగా ఇదే కాలనీలో ఉంటున్నాం. ఎపుడూ ఇలా నీళ్ళు లోపలికొచ్చి ఎరగం. పోయిన్నెల వర్షం వచ్చి మమ్మల్ని కొంచెం జాగ్రత్తపడమని హెచ్చరించి వెళ్ళింది. అపుడు లోపలికయితే నీళ్ళు రాలేదు గానీ..రోడ్ల మీద నీళ్ళు డ్రైనేజీల్లో సరిగా పోక ఇళ్ళ ముందు వరకూ వచ్చాయి.

టెలిఫోన్ ద్వారా మా కాలనీలో ఎవరింట్ల ంతవ రకూ నీళ్ళొచ్చాయన్న 'సెన్సస్' సేకరించాడు ర మ్మూర్తి.

వరుణ భగవానుడు అలసి పోయాడల్ల ఉంది. రెండ్రోజుల కుంభవృష్టికి ఫుల్‌స్టాప్ పెట్టి సూర్య గవాను డికి అడ్డు తప్పుకున్నాడు.

మధ్యాహ్నానికి ఎండ కన్పించింది.

కార్పొరేషన్ అధికార్లకు ఫోను చేసినా పలిచ్చే వాళ్ళు లేరు.

''రామ్ నగర్ కాలనీలో ఇళ్ళే మునిగిపోం యట. కమీషనర్, కలెక్టర్, ఇతర అధికారులు అక వున్నా రట.'' రామ్మూర్తి అందించిన సమాచారం.

మధ్యాహ్నాం తర్వాత నీటి వెల్లువ, తగ్గుమ ం పట్ట డంతో ఇంట్లోపలి నీళ్ళు బయ టకు రాసాగాయి.

ఇల్లు శుభ్రం చెయ్యడానికి నేనూ, నా భార్య పూనుకున్నాం.

సాయంత్రం మా కాలనీలో ఉన్న పదిళ్ళ వాళ్ళం ఓచోట చేరాం.

''డ్రైనేజీల్లో బ్లాకుంది సార్. ఈ నిద్రబోతున్న అధికార్లకు ఎన్నిసార్లు జెప్పినా ప్రయోజనం లేద్సార్. ఊర్కుంటే లాభం లేదు. రేపే అందరం కలిసి వెళ్ళి, కమీషనర్ని కల్వాల అవస రమైతే ఘెరావ్ చేద్దాం.. ఏమంట్రు'' పదో నెంబరు ఇంటి ప్రకాశరావు గొంతెత్తాడు.

రామ్మూర్తి గారింటి డాబా మీద అందరం సమావేశమై నాము.

''ఉత్తుత్తి మాటలతో ప్రయోజనం లేదండి. రేపు అందరం కల్సిగుంపుగా వెళ్దాం. వెంటనే డ్రైనేజీలు క్లీన్ చేయించమందాం. అందుకు ఎటువంటి నడవడిక లేకపోతే ఘెరావ్ తప్పదు.''



''లక్షలుపోసి ఇళ్ళు కట్టుకుని వందల ద్దీ ఇళ్ళ పన్ను కరంటు ఛార్జీలు కడుతున్నది. ఇలా ళ్ళు ఇళ్ళ లోకి రప్పించుకోడానికా!''

ఆ వేడిలో-ఎవరికి తోచినట్టు వాళ్ళు మ ్లాడారు.

మరుసటి రోజు ఎనిమిది గంటలకు ఐ నంబరు ఇంటి ఏకాంబరం పదిమందితో వచ్చాడు అందరం కలిసి వెళ్ళి కంప్లైంట్ ఇద్దామని వచ్చాం.

అందుకు-

''కమీషనర్ కేంద్ర ప్రభుత్వ పరిశీలక బృందంతో గుంటూరు జిల్లాకెళ్ళారు. రేపు రావచ్చు. ప్లయింట్ బాక్సులో వేసెళ్ళండి'' అన్నారు ఆఫీసులో.

అంతకు ముందు ఎన్నో కంప్లయింట బదుల్లే కుండా తనలోనే దాచుకున్న ఆ పెట్టెలో మళ్ళీ పడే య్యటం మాకెవ్వరికీ ఇష్టంలేక, మరుసటి రోజు కమీష నర్నొచ్చి కలవాలనుకొని తీర్మానించుకున్నాం. పక్కింటి రామ్మూర్తి మాకందరికీ నాయకుడిలా ముందున్నాడు.

దురదృష్టం వాళ్ళ బాబాయి విశాఖపట్నంలో వైకుంఠ ప్రాప్తి పొందాడన్న వార్త రావడంతో.

''ఇవిగో గోపాల్ కంప్లయింట్ రాసిన పేపర్సు. ఇందులో మన కాలనీలో ఉన్న అసౌకర్యాలు రాశాను. ముఖ్యంగా డ్రైనేజీ క్లీన్ చెయ్యమని కోరుతూ. అందరం సంతకాలు చేసిన పేపర్లున్నాయి. రేపు మీరందరూ కల్సెళ్ళి కమీషనర్ని కలవండి'' బాధ్యత నామీదుంచి. వైజాగ్ బయల్దేరాడు రామ్మూర్తి.

కొంతమంది ఆఫీసు ఆడిటింగనీ, అనారోగ్యమనీ, అర్జంటు పని మీదెళ్ళాలని కారణాలు చెప్పి చివరికి ఎవరూ రాలేదు.

''మొన్న వీరావేశంతో మాట్లాడినవాళ్ళంతా నీళ్ళు తగ్గటంతో నీరు కారిపోయినట్లైపోయారు. ఎందుకు తప్పించుకెళ్తున్నారో అర్థంగాక. అప్పటి వరకూ లీవు పెట్టి ఒంటరిగా నుంచున్న నామీద నాకే కోపం వచ్చింది. చేతిలో ఉన్న కంప్లయింట్ పేపర్సు వేపు చిరాగ్గా చూశాను. కుప్పతొట్లో విసిరేసి ఆఫ్డే ఆఫీసుకెళ్దామా! అన్పించింది.

''ఛ..ఛ..వాళ్ళకూ నాకూ తేడా ఏమిటిక?'' అను కుని.

మర్నాడు ఉదయానికి నీళ్ళన్నీ పోయి రోడ్లు బయ టపడ్డాయి.

ఆరోజు ఆఫీసుకి లీవు పెట్టి కమీషనర్ ఆఫీసుకెళ్ళే పనిమీద 10 గంటలకు బయటికొచ్చాను.

పదిన్నరయినా ఎవరి అలికిడీ లేదు.

ఓ చిన్నపిల్లాడు నా దగ్గరికొచ్చి.

''అంకుల్ ఇది మా డాడీ మీకిమ్మన్నాడు'' అని ఓ పేపర్ నా చేతిలో ఉంచెళ్ళాడు.

పదో నంబరు ప్రకాశరావు తను కమీషనర్ ఆఫీసుకు రాలేనటు చీటి రాసి పంపాడు.

ఇంటికెళ్ళి స్కూటర్ని తీశాను. వరదనీళ్ళు. ఇంజన్ లోకెళ్ళాయి గాబోలు ససేమిరా స్టార్టవనంది.

రెండు బస్సులు మారి కమీషనర్ ఆఫీసుకెళ్ళి 'కంప్లయింట్ బాక్సులో' చేతిలో వున్న పేపర్సు పడే శాను.

సాయంత్రం కూరలు తేవడానికి బజారుకొస్తుంటే నన్ను చూసిన పదో నంబరు ప్రకాశరావు-

''సార్! గోపాల్‌గారూ! ఉదయం అందరూ కల్సి కమీషనర్ని కల్సి కంప్లయింటిచ్చారా! ఏమన్నాడు?'' గుక్క తిప్పుకోకుండా అడిగాడు.

''చింపి కాగితపు పడవ చేసి, నీళ్ళలో వదలమ న్నాడు'' అన్నాను ఆగకుండా నడుస్తూ.

**ఎం. వెంకటేశ్వరరావు**

★